https://vijayamdaily.com

# విజయం

అక్షర సమరానికి నాంది..

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

పేజీలు : 12 | శనివారం సెప్టెంబర్ 09 2023 | https://vijayamdaily.com





# ఖమ్మం కార్పొరేషన్‌కు నిధుల వరద..!

- రూ.100 కోట్ల నిధులను మంజూరు చేసిన తెలంగాణ సర్కార్
- ఖమ్మం ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపిన మంత్రి పువ్వాడ
- మంత్రికి పువ్వాడకు గిఫ్ట్ ఇచ్చిన ఐటీ మంత్రి కేటీఆర్

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)
ఖమ్మం నగరానికి నిధులు వరద పారుతున్నది. ఇప్పటికే ఖమ్మం నియోజకవర్గానికి రూ.3వేల కోట్లను విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం, మరో రూ.100 కోట్ల నిధులను మంజూరు చేస్తూ జీవో విడుదల చేసింది. ఈ నిధుల జీవోను రాష్ట్ర రవాణాశాఖ మంత్రిగా పువ్వాడ అజయ్ కుమార్ కు గిఫ్ట్ గా ఇస్తున్నట్లు రాష్ట్ర ఐటీశాఖమంత్రి కె.తారాకరామారావు తెలిపారు. రాష్ట్ర రవాణాశాఖమంత్రిగా నాలుగేళ్ళ పదవీకాలం పూర్తి ఐదవ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న పువ్వాడ అజయ్ కుమార్ కు ఐటీ శాఖమంత్రి కేటీఆర్ అభినందనలు చెబుతూ రూ.100 కోట్ల నిధుల మంజూరు పత్రాన్ని చేతిలో పెట్టి కంగ్రాట్స్ అని చెప్పడంతో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సంతోషం వ్యక్తం చేశారు. మిగతా 6లో..





# మంత్రి పువ్వాడపై ఎమ్మెల్యే రాములు ఫైర్

- నా నియోజకవర్గంలో నీ పెత్తనం ఏంటి
- విధేయతకు దక్కే గౌరవం ఇదేనా?
- రాజ్యాంగ పరమైన హక్కులను కూడా కాలా రాస్తారా?
- రాజ్యాంగం తనకు కల్పించిన హక్కుల్లో జోక్యం చేసుకోవడం సరికాదు
- తప్పుడు రిపోర్టులతో టికెట్ రాకుండా చేసింది మీరు కాదా
- నన్ను తొక్కలని చూస్తే తగిన గుణపాఠం తప్పదన్న రాములు

మిగతా 7లో..

(వైరా-విజయంన్యూస్)
బీఆర్ఎస్ పార్టీకి చెందిన వైరా ఎమ్మెల్యే రాములు నాయక్ ఓ రెంజ్ లో ఫైర్ అయ్యారు.. రాష్ట్ర రవాణాశాఖమంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కు వైరా ఎమ్మెల్యే రాములు నాయక్ జలక్ ఇచ్చారు.. ఆయన వ్యవహార శైలి ని తప్పు పడుతు ధ్వజమెత్తారు. నా నియోజకవర్గంలో నీ పెత్తనమేంటీ..? అంటూ ప్రశ్నించారు.. రాజ్యంగ హక్కులను కాలరాస్తారా..? నాకు టిక్కెట్ రాకుండా చేసింది నువ్వు కాదా..? అంటూ ఓ రేంజ్ లో ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం వైరా వ్యవసాయ మార్కెట్ నందు వైరా నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైరా శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ పాల్గొన్నారు.

# వేషగాళ్లు వస్తున్నారు..! జరజాగ్రత్త..

- తట్టెడు మట్టెత్తనోళ్లొచ్చి ఇక్కడ పోటీ చేస్తరంటా..?.
- ప్రజలకు మేలు చేసే ముఖాలైతే.. ప్రజలు ఆశీర్వదిస్తారు..
- కాంగ్రెస్ నేతలపై మండిపడిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్
- నేను దేనికి భయపడను.. ఒక్క అవినీతికి తప్పా
- 75 ఏళ్ల భారతంలో ఖమ్మానికి మంత్రి వచ్చింది ఇప్పుడే
- నాలుగేళ్లలో అభివద్ధి అంటే ఏంటో చేసి చూపించా
- ఖమ్మం మార్కెట్ దేశంలోనే నెంబర్‌గా ఎదగాలి
- మార్కెట్ లో దళారులను ప్రోత్సహించకండి.. రైతులను ప్రోత్సహించండి
- మార్కెట్ యార్డులో లైసెన్స్‌లను మంజూరు చేసిన మంత్రి పువ్వాడ



మిగతా 6లో..

# రుణమాఫీని ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి

## సమీక్ష సమావేశంలో అధికారులకు సూచించిన మంత్రి పువ్వాడ..

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

రైతు పంట రుణమాఫీని ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పంట రుణమాఫీ పై చేపట్టిన ప్రత్యేక జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు అండగా ఉండాలనే సదుద్దేశంతో ప్రభుత్వం రుణమాఫీ చేపట్టిందని అన్నారు. 1 ఏప్రిల్, 2014 నుండి 11 డిసెంబర్, 2018 వరకు మంజూరు చేయబడిన/పునరుద్ధరణ పంట రుణాలు రుణమాఫీకి అర్హమని ఆయన తెలిపారు. డిసెంబర్ 11, 2018 నాటికి బకాయి మొత్తం పరిగణిస్తారని, ఒక కుటుంబానికి ఒక లక్ష వరకు పంట రుణ మాఫీ వర్తిస్తుందని ఆయన అన్నారు. జిల్లాలోని 3 లక్షల 41 వేల 23 మంది రైతులకు ఈ పంట రుణమాఫీ అందుతుందని ఆయన అన్నారు. ఇప్పటి వరకు మొదటి విడత క్రింద రూ. 25 వేల రుణం వరకు 20891 మంది రైతులకు రూ. 26.759 కోట్లు, రెండో విడత క్రింద రూ.25 వేల నుండి రూ. 50 వేల మధ్య గల 19443 మంది రైతులకు రూ. 66.43 కోట్లు అందించినట్లు ఆయన తెలిపారు. మూడో విడత క్రింద రూ. లక్షా పది వేల వరకు రుణం ఉన్న 53222 మంది రైతులకు రూ 297.251 కోట్లు అందించినట్లు మంత్రి అన్నారు. డిబిటి క్రింద ఫెయిల్ అయి పంట రుణమాఫీ అందని కేసులు 582 ఉన్నట్లు, వీరి జాబితాను తీసుకొని సమస్య వెంటనే పరిష్కరించాలన్నారు. పంట రుణమాఫీ విషయమై సమాచారం రాని రైతులు, సంబంధిత క్లస్టర్ రైతువేదికలో వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు కారణం తెలుసుకొని, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. లక్షకు పైగా రుణం ఉన్నవారికి లక్ష రూపాయల పంట రుణమాఫీ అవుతుందని ఆయన తెలిపారు. సంబంధిత శాఖలచే సమన్వయ సమావేశం ఏర్పాటుచేసి, సమస్యలు ఉంటే పరిష్కారానికి




చేపట్టాల్సిన చర్యలపై కార్యాచరణ చేయాలన్నారు. ఆర్వోఎఫ్ఆర్ పట్టా రైతులకు ప్రభుత్వం రైతు బందు ఇస్తుందని, అందుచేత బ్యాంక్ లు క్రొత్త పంట ఋణాలివ్వాలని మంత్రి అన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ, వ్యవసాయ, సహకార శాఖలు క్రియాశీలక పాత్ర పోషించాలని, బ్యాంకర్లతో సమన్వయం చేసుకొని ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతంలో పట్టాదారు పాస్ పుస్తకాలు లేక ప్రత్యేక సమస్యలతో రైతులకు పంట రుణమాఫీ అందడం లేదని, ఈ సమస్యను పరిష్కరించాలని అన్నారు. బ్యాంకర్లు ఏ రైతుకు పంట రుణమాఫీ అందజేశారో జాబితా కలెక్టర్, వ్యవసాయ శాఖకు సమర్పించాలన్నారు. వృద్ధాప్య పెన్షన్లు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ఫలాలను బ్యాంకర్లు ఆపవద్దని, మానవతా దృక్పథంతో ఉన్న సమస్యగా అర్థం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జెడ్పి చైర్మన్ లింగాల కమలరాజ్ మాట్లాడుతూ.. పంట రుణమాఫీ పై అవగాహన కల్పించాలన్నారు. రైతు వేదుకల్లో రుణమాఫీ జాబితా ప్రదర్శించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, వ్యవసాయ అధికారులు, రైతులకు పంట రుణమాఫీ పై అవగాహన కల్పిస్తామన్నారు. పంట రుణమాఫీ నిధులను పంపిణీ చేయడానికి ఆధార్ నెంబర్ల ద్వారా రైతుబంధు ఖాతాలను గుర్తించడం, బ్యాంకులు, ఎన్పిసిఐ సహకారంతో రైతులకు అందేలా చూడడం చేస్తామన్నారు. వ్యవసాయ, సహకార, బ్యాంకింగ్ శాఖలతో సమన్వయం చేసుకొని ప్రక్రియ పూర్తి చేసేలా పటిష్ట కార్యాచరణ చేస్తామని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, నగర మేయర్ పునుకొల్లు నీరజ, రైతుబంధు జిల్లా అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వర రావు, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, %ాణవీ% శ్రీనివాస రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారిణి సరిత, జిల్లా సహకార అధికారిణి విజయ కుమారి, జిల్లా ఉద్యానవన అధికారిణి అనసూయ, బ్యాంకింగ్ కంట్రోలర్లు, బ్యాంకర్లు, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించండి




### కాన్ఫరెన్స్‌లో అధికారులు, ప్రతినిధులకు ఆదేశించిన కలెక్టర్

**ఖమ్మం, సెప్టెంబర్ 8(విజయంన్యూస్):**

స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించడానికి చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితా రూపకల్పన పై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటరు నమోదుకు ఈ నెల 19 వరకు గడువు ఉన్నట్లు, అర్హులైన ప్రతిఒక్కరు ఓటుహక్కు పొందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గత నెల 26, 27, ఈ నెల 2,3 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యాచరణ చేపట్టి, ప్రతి పోలింగ్ కేంద్రంలో బూత్ లెవల్ అధికారులను, ఫారం-6,7,8 లతో అందుబాటులో ఉంచి కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు. అట్టి ప్రత్యేక కార్యాచరణ లో ఫారం-6 క్రింద 12084, ఫారం-7 క్రింద 3044, ఫారం-8 క్రింద 4359 దరఖాస్తులు అందినట్లు ఆయన అన్నారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో ఫారం 6, 7, 8 ద్వారా వచ్చిన దరఖాస్తులపై విచారణ జరుపుతున్నట్లు ఆయన తెలిపారు. రాజకీయ పార్టీల నాయకులు సైతం బూత్ స్థాయి అధికారులకు సహకరిస్తూ స్పష్టమైన జాబితా రూపొందించడానికి సహకరించాలని ఆయన అన్నారు. జాబితా పరిశీలించి ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే అధికారుల దృష్టికి తేవాలని ఆయన తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో ప్రతి బుధవారం, జిల్లా స్థాయిలో ప్రతి గురువారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు. ప్రముఖుల ఓట్లు జాబితాలో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఏర్పాటుచేసిన ఇవిఎం డిమాన్ స్ట్రేషన్ కేంద్రాలను ఇప్పటివరకు 12478 మంది సందర్శించినట్లు, 11630 మంది మాక్ ఓట్ వేసినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో మొబైల్ డిమాన్ స్ట్రేషన్ వాహనాలు 822 పోలింగ్ కేంద్రాలలో ప్రచారం చేపట్టి, ప్రజల్లో ఓటుహక్కు గురించి, ఇవిఎం ల ద్వారా ఓటు వేసే విధానం గురించి అవగాహన కల్పించినట్లు ఆయన అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, కలెక్టరేట్ ఎలక్షన్ డిటి అన్సారీ, ఆప్ పార్టీ ప్రతినిధులు ఎన్. తిరుమల రావు, పి. శ్రీనివాస్, సీపీఐ పార్టీ ప్రతినిధి పి. వెంకటేశ్వరరావు, ఐఎన్ సి ప్రతినిధి ఎన్. సత్యం బాబు, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి ఎల్. సతీష్, టిడిపి ప్రతినిధులు కె. కరుణాకర్, పిటిఆర్. కృష్ణప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ స్కూల్‌లో సీటు సాధించిన విద్యార్థులకు సన్మానం

**తల్లాడ సెప్టెంబర్ 08 (విజయం న్యూస్)**



మట్టిలో మాణిక్యం గిరిజన విద్యార్థులకు సన్మానం చేసిన లంబాడి హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దశరథ్ నాయక్.తల్లాడ మండల కేంద్రంలోని మండల అధ్యక్షుడు గుగులోతు నాగేశ్వరావు నాయక్ ఆధ్వర్యంలో మల్సూర్ తండా గ్రామంలో నిరుపేదలైన గిరిజన విద్యార్థులకు హకీం పేట స్పోర్ట్స్ స్కూల్ లో సీటు సాధించిన ముగ్గురు విద్యార్థిని విద్యార్థులకు లంబాడి హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ధర్మసోత్ దశరథ నాయక్ తన చేతులు మీదుగా సన్మానం చేశారు.దశరథ నాయక్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన ఈ ముగ్గురు విద్యార్థులు హకీంపేటలో సీటు రావడం చాలా సంతోషంగా ఉన్నది అన్నారు.గూగులోతు ప్రసాద్ నాయక్.బానోత్ రమేష్ నాయక్. కాపర్తి ఉమాశంకర్ ఉషారాణి. ముగ్గురు విద్యార్థిని విద్యార్థులకు సీటు తినిపించి శాలువాతో సత్కరించారు. ముగ్గురు విద్యార్థులు ఉన్నత స్థాయికి వెళ్లాలని తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆశీర్వదించారు.

ఖాళీల వివరాలు :
ఖమ్మం: స్టాఫ్ రిపోర్టర్, ఖమ్మం ఆర్‌సి ఇన్‌చార్జ్, ఖమ్మం నగరం,కార్పొ రేషన్, క్రైమ్, ఎడ్యుకేషన్.
పాలేరు: నేలకొండపల్లి, ఖమ్మం రూరల్.
మధిర: ముదిగొండ, బోనకల్, చింతకాని, మధిర టౌన్, మధిర ఆర్‌సి ఇన్‌చార్జ్.
సత్తుపల్లి: సత్తుపల్లి ఆర్‌సి ఇన్‌చార్జ్. సత్తుపల్లి టౌన్, ఎడ్యుకేషన్ పెనుబల్లి, వేంసూర్, కల్లూర్,
వైరా: వైరా ఆర్‌సి ఇన్‌చార్జ్. వైరా టౌన్,సుజాత నగర్, కొణిజర్ల, కారేపల్లి.
విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు, నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు అసక్తి గల వారు సంప్రదించగలరు.
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.

# మన్యంలో మాయగాళ్లు

- దేవుడి జాగలో దెయ్యాలు పాగ
- అవసరానికి ప్రస్తుతం..ఆక్రమణయే అంతం
- దొంగ ముఠాల సూపర్ స్కెచ్
- నాగులమ్మ ఆవరణలో అక్రమార్కుల తిష్ట
- తొలగించాలంటూ భక్తుల మొర



**వెంకటాపురం(నూగురు)/సెప్టెంబర్ 8(విజయం న్యూస్):**

అక్రమార్కులు బడి, గుడి స్థలాలను కూడా వదలటం లేదు. ఎచ్చుట ఖాళీ జాగ కనిపిస్తే అక్కడ జెండా పాతుతున్నారు. మనిషిలో స్వార్థం పెరిగి దుర్బుద్ధితో ధనార్జనే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు. మానవత్వం మరిచి మూరు?డు వలె ప్రవర్తిస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం కేటాయించుకున్న స్థలాన్ని కాజేసేందుకు వ్యాపార ముసుగులో ఉన్న దొంగల ముఠాలు వెనుకడుగు వేయడం లేదు. ఎన్నో ఏండ్లుగా వెంకటాపురం మండల ప్రజలు భక్తి శ్రద్ధలతో నాగులమ్మను కొలుస్తున్నారు.



నాగుల చవితి రోజు నాగులమ్మ ఆవరణలో జన సంద్రోహంలా ఉప్పొంగుతూ భక్తుల సందడి కనుల పండుగగా కనిపించేది. ఈ స్థలాన్ని చుట్టుపక్కల ఉండే వారు ఆక్రమించకుండా భక్తుల అభీష్టం మేరకే ఖాళీ జాగను విడిచారు. కొందరు వ్యాపారులు తమ వ్యాపారాన్ని విస్తరింపజేసే క్రమంలో ఖాళీ జాగపై కన్నేశారు. మొదట ఎవరైనా అడ్డు చెబుతారని సంకోచించి నప్పటికీ ప్రస్తుతానికనే జవాబు ఇవ్వొచ్చనే ధైర్యం చేసి నాగులమ్మ ఆవరణలో సామాగ్రితో తిష్ట వేశారు. మండల కేంద్రంలో చిరు వ్యాపారుల నుండి బడా వ్యాపారుల వరకు ఎక్కువమంది ఇదే ధోరణిలో భూములను సొంతం చేసుకున్న వారే ఉన్నారు. కొంతకాలం గడిచాక తమదేననే రుబాబుతో దబాయిస్తూ ఆర్థిక పైకం అధికారులకు చెల్లించి మమ అనిపించుకుంటున్నారు. అవసరాల నిమిత్తం ప్రస్తుతం అంటూనే ఆక్రమణయే అంతంగా వ్యవహరిస్తున్న అక్రమార్కులు ఈ స్థలంలో కూడా చివరకు అదే సూత్రాన్ని ప్రయోగిస్తారని పలువురు భావిస్తున్నారు. అలా జరిగితే భక్తుల ఆశలు ఆవిరి కావడం తథ్యమనే చెప్పాలి. పంట చేనుకు చీడ పీడలు ప్రబలుతున్న ఆదిలోనే అరికట్టేందుకు రైతు కృషి చేస్తాడు. అదేవిధంగా అక్రమార్కుల పైత్యం ముదరక ముందే అధికారులు స్పందించి ఆక్రమించేందుకు వేసిన తిష్టను తొలగించాలని భక్తులు మొర పెడుతున్నారు.

# మోడీ పాలనలో ప్రజలపై ధరలు, పన్నుల భారాలు: సీపీఎం

**కార్పొరేట్లు, పెట్టుబడిదారులకు మాత్రం రాయితీలు.**
**అర్హులైన పేదలకు గృహ లక్ష్మి,డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలి.**
**ఖమ్మం అర్బన్ తహసీల్దార్ కార్యాలయ ముందు ధర్నాలో.**
**సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**



**ఖమ్మం, సెప్టెంబర్ 8(విజయం న్యూస్):**

ప్రభుత్వ స్కీంలు బీఆర్ఎస్ పథకాలుగా మారుతున్నాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఆరోపించారు. ఎన్నికలకు ఆరు, మూడు నెలల ముందు ప్రకటించే పథకాలు మోసపూరితమని అన్నారు. ఈ పథకాలన్కెనా 'గులాబీ' పథకాలుగా కాకుండా అర్హులందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మరో వైపు కేంద్ర ప్రభుత్వం కూడా ప్రజలపై విపరీతమైన భారాలను మోపుతోందని అన్నారు. కార్పొరేట్లు, పెటుబడిదారులకు రాయితీలిస్తూ సామాన్యలపై భారాలు మోపతున్నారని అన్నారు. సిపియం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన సభలో నున్నా నాగేశ్వర రావు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం పథకాల అమలులో పారదర్శకంగా వ్యవహరించాలని కోరారు. 2018లో ప్రకటించిన రూ.లక్ష రుణమాఫీ వడ్డీలకే సరిపోతుందన్నారు. వడ్డీలు చెల్లించకపోతే రుణమాఫీ వర్తించదని, కొత్త రుణాలు ఇవ్వకపోవడంతో రైతులు ప్రైవేట్‌గా అప్పుచేసి వడ్డీలు చెల్లించారన్నారు. రెన్యువల్ అయినా కాకపోయినా కొర్రీలు పెట్టకుండా 2018 నవంబర్ 11 కు ముందు ఉన్న రుణాలన్నింటిని మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. 50 శాతంగా ఉన్న ధరల పెరుగుదల 9 ఏళ్ల మోడీ ప్రభుత్వ కాలంలో 200 శాతానికి చేరిందని నున్నా నాగేశ్వరరావు అన్నారు. కిలో కందిపప్పు రూ.90 నుంచి రూ.170కి చేరిందని, నిత్యావసర వస్తువులు, పెట్రోలు, డీజిల్, గ్యాస్ ఇలా అన్నింటి ధరలు పెరిగాయన్నారు. రక్షాబంధన్ కానుక పేరుతో కేంద్రం రూ.200 గ్యాస్ ధరను తగ్గించిందని, అంతర్జాతీయంగా సహజ ముడి వనరుల ధరలు తగ్గిన దృష్ట్యా సిలిండర్ ధరను రూ. 400 తగ్గించాలని డిమాండ్ చేశారు. మోడీ హయాంలో రూ. 15లక్షల కోట్ల భారం దేశ ప్రజలపై పడిరదన్నారు. టీచర్ పోస్టులు పెంచాలని ఆందోళన చేసిన బీఎడ్ అభ్యర్థులపై, తమ పోస్టులను రెగ్యులరైజేషన్ చేయాలని నిరసన తెలిపిన ఆశా వర్కర్లపై ఒకేరోజు పోలీసులు అమానుషంగా వ్యవహరించడం దారుణం అన్నారు. ప్రభుత్వ పథకాలు బీఆర్ఎస్ స్కీమ్‌లుగా మారాయని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాస్, పిన్నింటి రమ్య, దొంగల తిరుపతి రావు, 2, 3 టౌన్, అర్బన్ మండల కార్యదర్శులు బోడపట్ల సుదర్శన్, భూక్యా శ్రీను, బత్తిన ఉపేందర్, నాగసులోచన, బేగం, కార్పొరేటర్ వెల్లంపల్లి వెంకట్రావు, పార్టీ సీనియర్ నాయకులు బండారు యాకయ్య, సైదులు పాల్గొన్నారు



## బీజేపీ పాలేరు అభ్యర్థి కోసం నున్నా రవి దరఖాస్తు

**(కూసుమంచి-విజయంన్యూస్)**

పాలేరు నియోజవర్గం భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఖమ్మం జిల్లా జనరల్ సెక్రెటరీ నున్నా రవికుమార్ దరఖాస్తు చేశారు. హైదరాబాద్ లోని రాష్ట్ర పార్టీ కార్యాలయంకు ప్రత్యేక వాహానాల్లో బయలుదేరి వెళ్లిన నున్నా రవికుమార్ శుక్రవారం రాష్ట్ర పార్టీ ఇంచార్ట్ కు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఖమ్మం జిల్లా సహఇన్చార్జ్ సరి కొండ విద్యాసాగర్ రెడ్డి చేతుల మీదుగా దరఖాస్తును అందజేశారు. ఈ సందర్భంగా రవి కుమార్ మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలో అధికార బీఆర్ఎస్ పార్టీ ప్రజల నెత్తిని కొట్టి రాజ్యమేలుతున్నారని, అడిగితే బెదిరించే పరిస్థితి ఉందని, కేసులు పెడుతున్నారని ఆరోపించారు. రాజ్యంగ చట్టం ప్రకారం ఎన్నికైన ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి రాజ్యంగానికి తూట్లు పొడిచి పార్టీ మారి ఆయన్ను నమ్మిన వారి గొంతు కోసి బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లారని, ఆయన్ను ఓడిస్తే భవిష్యత్‌లో అలాంటి పరిస్థితులు రావని పిలుపునిచ్చారు. పాలేరు నియోకజవర్గలో కాంగ్రెస్ కు ఇక అవకాశం లేదని, రాబోయే బీజేపీ ప్రభుత్వమేనని, పాలేరులో ఎగిరేది కూడా బీజేపీ జెండానే అని అన్నారు. నేను మన భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు చేసుకొని మీ ముందుకు రాబోతున్నానని తెలిపారు. నాతో చేతులు కలపండి.. నన్ను ఆశీర్వదించండి అని ప్రజలను వేడుకున్నారు.



## సూపర్ ఫైవ్ హామీతో వస్తున్నాం..!

- అధికారం పక్కాగా కాంగ్రెస్ దే...
- జిల్లా కాంగ్రెస్ నాయకులు మువ్వా విజయ్ బాబు
- రఘునాథపాలెం మండలంలో గడప గడపకు కాంగ్రెస్

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్):**

పేద ప్రజల రాజ్యం రావాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయ్ బాబు అన్నారు. శుక్రవారం రాత్రి రఘునాథపాలెం మండలంలోని పలు గ్రామాల్లో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మువ్వా విజయ్ బాబు మాట్లాడుతూ రూ.500 కే వంటగ్యాస్. నిరుద్యోగ యువతకు రెండు లక్షల ఉద్యోగాలు.. ఇందిరమ్మ ఇంటికి రూ.5లక్షలు...రైతులకు రూ.2లక్షల రుణమాఫీ... అర్హులైన ప్రతిఒక్కరికీ రూ. 4వేల పెన్షన్ ఇలా ఐదు డిక్లరేషన్ అమలు హామీతో తెలంగాణలో రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తలపడబోతున్న తమదే అధికారమని పేర్కొన్నారు. గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమం రఘునాథపాలెం మండలంలోని కె.వి. బంజార, మూలగూడెం, మంగ్యా తండా గ్రామాల్లో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా మువ్వా మాట్లాడుతూ అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను ఖచ్చితంగా అమలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో సిద్ధంగా ఉందని తెలిపారు. అధికారంలోకి రావడమే తరువాయి పై డిక్లరేషన్లతో పాటు ఇంకా అనేక రకాలైన సంక్షేమ పథకాలను తమ పార్టీ అమల్లోకి తీసుకువస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ మల్లీడు జగన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరైయ్యారు.

# ప్రజల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

**వాకర్స్‌తో కాంగ్రెస్ మాటముచ్చట**

**పేదల పాలన కావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలంటున్న వాకర్స్**

**మత ప్రచారాలపై పెద్దలు పిల్లలకు అవగాహన కల్పించాలి**

**ఖమ్మం జిల్లా, నగర కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మహ్మద్ జావిద్**

**లకారం ట్యాంక్ బండ్‌పై వాకర్స్‌తో ముచ్చటించిన కాంగ్రెస్ నేతల**



**ఖమ్మం నగరం, సెప్టెంబర్ 8(విజయంన్యూస్):** ప్రజల సంక్షేమం, ప్రజా పరిఫాలన, ప్రజల వద్దకే పాలన రావాలంటే కచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని, అందుకే ప్రజలందరు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా, నగర కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మహ్మద్ జావిద్ కోరారు. శుక్రవారం సాయంత్రం ఖమ్మం నగరంలోని లకారం ట్యాంక్ బండ్ పై ఖమ్మం నగర కమిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ జావిద్ ఆధ్వర్యంలో 'వాకర్స్ తో కాంగ్రెస్ మాటముచ్చట' కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, మహిళా కాంగ్రెస్ ఖమ్మం పార్లమెంట్ ఇంచార్జ్ అహ్మద్ జహాన్ ప్రారంభించారు. వాకింగ్ చేస్తున్న ప్రజలందర్ని కలిసి మాట్లాడారు. అప్యాయంగా పలకరించారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికలు, ప్రస్తుత ప్రభుత్వ పరిపాలన విషయాలపై వాకర్స్ అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం రెండేళ్ల పాటు పనిచేసిందని, వరసగా మూడేళ్ల పాటు పరిపాలన చేస్తే కొంత రాజసం వచ్చే అవకాశం ఉందని, అందుకే ప్రభుత్వం మారితే బాగుంటుందని కొందరు వాకర్స్ అభిప్రాయ పడ్డారు. అలాగే ప్రభుత్వ పనితీరు బాలేదని, ప్రజల సంక్షేమం ఆలోచించే పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని కొంత మంది చెప్పడంతో కాంగ్రెస్ నేతలు సంతోషం వ్యక్తం చేశారు. పరిపాలన సౌలభ్యం, ప్రజల వద్దకు పాలనను అందించేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, అందుకే ఆ ప్రభుత్వం కేంద్ర,రాష్ట్రాల్లో అవసరమని భావిస్తున్నామని తెలిపారు. అలాగే కొందరు మహిళలు మాట్లాడుతూ గ్యాస్ ధరలు, నిత్యావసర ధరలు విఫరీతంగా పెంచేశారని, తద్వారా పూటగడవటం చాలా కష్టంగా ఉందని, పేదలకు గుదిబండగా ధరలు మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు గ్రానైట్ పరిశ్రమకు చెందిన కార్మికులు వాకింగ్ చేస్తుండగా వారితో కాంగ్రెస్ నాయకులు మాట్లాడగా వారు తమ ఆవేదనను తెలియజేశారు. గ్రానైట్ పరిశ్రమ చాలా ఇబ్బందుల్లో ఉన్నాయని, కరెంట్ బిల్లులు, స్టోన్ ధరలు, భూముల ధరలు ఇలా చెప్పుకుంటా పోతే చాలా ఇబ్బందులు ఉన్నాయని, కనీసం కార్మికులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో గ్రానైట్ పరిశ్రమలు ఉన్నాయని తెలిపారు. మరికొంత మంది మాట్లాడుతూ జీఎస్టీ బిల్లుల దోపిడి మరింత పెరిగిపోయి ఒదని, పసుపు, కుంకుమ కొన్నప్పటికి జీఎస్టీ వేస్తున్నారని, ఇడ్లీకి, దువ్వెనకు కూడా జీఎస్టీ భారీగా వేసి జనాలను నిలువున మోసం చేస్తున్నారని ఆవేనద వ్యక్తం చేశారు. దీంతో స్పందించిన కాంగ్రెస్ నాయకులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మహ్మద్ జావిద్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను నిలువునా దోచుకుంటున్నాయని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు దేశాన్ని తాకట్టు పెట్టి, వాళ్ల కోసం ప్రజలపై పన్నుల భారం విధిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో ప్రాజెక్టుల పేరుతో, అభివద్ధి పేరుతో ప్రజాధనాన్ని కేసీఆర్ కుటుంబం దోచుకోవడం, దాచుకోవడం చేస్తున్నారని అన్నారు. నీళ్లు, నిధులు, నియామాల పేరుతో ముఖ్యమంత్రి అయిన సీఎం కేసీఆర్ ఆ మూడు మర్చిపోయి పోట్లు, కోట్లు, సీట్లు అనే నినాదాన్ని ఎత్తుకుని పనిచేస్తున్నారని ఆరోపించారు. ప్రజావ్యతిరేక పాలన పోవాలంటే కచ్చితంగా కాంగ్రెస్ అధికారంలోకి రావాలని, ఆ ప్రభుత్వం వస్తేనే పేద ప్రజలకు, అర్హులైన వారందరికి ప్రభుత్వ పథకాలు అందే అవకాశం ఉందన్నారు. ఖమ్మం నగరంలో అభివద్ధి పేరుతో మమత ఆసుపత్రి చుట్టు రోడ్లు మంజూరు చేసుకుని, ఆయనే వర్క్ లు చేసుకుంటూ కాంట్రాక్టర్ గా అవతారం ఎత్తిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కు పేదప్రజలకు ఏం న్యాయం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. జిగేల్ అనిపించే విధంగా లైట్లు పెడితే అభివద్ధి జరిగినట్లా..? అని ప్రశ్నించారు. ప్రజలు రాబోయే రోజుల్లో పేదలకు అండగా ఉండే కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మణ్, కార్పోరేటర్లు మల్లీడు వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు తదితరులు హాజరైయ్యారు.

# వైరా ఎమ్మెల్యే రాములు నాయక్ ఆవేదన

- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ పై ఎమ్మెల్యే రాములు నాయక్ ఘాటు వ్యాఖ్యలు
- విధేయతకు దక్కే గౌరవం ఇదేనా..?
- రాజ్యాంగ పరమైన హక్కులను కూడా కాలా రాస్తారా..?
- రాజ్యాంగం తనకు కల్పించిన హక్కుల్లో జోక్యం చేసుకోవడం సరికాదు
- నా నియోజకవర్గంలో నీ పెత్తనం ఏంటి
- తప్పడు రిపోర్టులతో టికెట్ రాకుండా చేసింది మీరు కాదా
- నన్ను తొక్కలని చూస్తే తగిన గుణపాఠం తప్పదు

**(వైరా-విజయం న్యూస్)** వైరా వ్యవసాయ మార్కెట్ నందు వైరా నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైరా శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ లావుడియా రాములు నాయక్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐదు మండలాలకు సంబంధించిన మండల అధ్యక్షులు ఎంపీపీలు, జడ్పిటిసిలు,సర్పంచులు, కౌన్సిలర్లు, చైర్మన్లు, రైతు బంధు కన్వీనర్లు, టెంపుల్ చైర్మన్‌లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, దిశ కమిటీ సభ్యులు, జడ్పి కోఆప్షన్ సభ్యులు, పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న పరిణామాల పట్ల ఆవేదనను వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ 2018లో స్వతంత్ర అభ్యర్థిగా గెలిచి ఏది ఆశించకుండా టిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకొని ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ఆదేశాలను పాటిస్తూ పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేశానన్నారు. అయినా తాజాగా ప్రకటించిన జాబితాలో తనను అభ్యర్థిగా ప్రకటించకపోయినప్పటికీ పార్టీ బలోపేతం కోసం కేసీఆర్ గారి నాయకత్వాన్ని బలపరుస్తూ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తున్న తనను ఇలా జిల్లా మంత్రి పువ్వాడ ఇబ్బంది పెట్టడం తగదన్నారు. ఎమ్మెల్యేగా నాకున్న రాజ్యాంగ హక్కులను మంత్రి పువ్వాడ గారు కలగజేసుకొని తన విధులకు ఆటంకం కల్పించడం పట్ల ఆవేదన వ్యక్తపరుస్తూ, మంత్రి పువ్వాడ గారిది ఖమ్మం నియోజవర్గమా లేకుంటే వైరా నియోజవర్గమా అని సూటిగా ప్రశ్నించారు. గిరిజన ఎమ్మెల్యే మరియు గిరిజన అభ్యర్థి మధ్య చిచ్చు పెడుతూ తన రాజకీయ దురాహంకారాన్ని గిరిజనులపై రుద్దడం సరికాదన్నారు.నాకు తెలియకుండా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మదన్లాల్ పెట్టిన దళిత బంధు లిస్ట్ ను మంత్రి పువ్వాడ ఆమోదించడం పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ మంత్రిగా మీ బాధ్యతలు నిర్వహించడం మర్చిపోయి వైరా నియోజవర్గంలో జోక్యం చేసుకోవడం తగదని హెచ్చరించారు. ఉమ్మడి జిల్లాలో ఇలా పార్టీ నాయకుల మరియు అభ్యర్థుల మధ్య చిచ్చు పెడుతూ అందరినీ ఓడగొట్టి తన ఒక్కడినే గెలిచానని అధిష్టానం దగ్గర చెప్పి మంత్రి పదవి పొందడం కోసం ఇలాంటి చర్యలు చేయడం తగదన్నారు. మంత్రి పువ్వాడ గారు తన విధులకు ఆటంకం కలిగిస్తే తగిన గుణపాఠం చెప్తానని హెచ్చరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతున్న క్రమంలో కార్యకర్తలు నాయకులు ఎమ్మెల్యే గారిని అవిమానిస్తే మమల్ని కూడా అవమానించినట్లేనని, రాష్ట్రంలో సీఎం కేసీఆర్ గారి మాటే శిరోధార్యం అని వైరా నియోజక వర్గంలో లో ఎమ్మెల్యే గారి మాటే వేదం అని వారి అడుగు జాడల్లో ముందుకు వెళ్తామని,గులాబీ జెండా సైనికులుగా పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామని జై కేసిఆర్,జై రాములు నాయక్ అంటూ నినాదాలతో సభ ప్రాంగణం మార్మోగింది. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల పార్టీ అధ్యక్షులు ఎంపీపీలు జడ్పిటిసిలు సర్పంచులు ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, వివిధ హోదాలో ఉన్న నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.



# డ్రై డేను పకడ్బందీగా చేపట్టాలి

**పువ్వాడ ఉదయ్ నగరలో ఇండ్లను పరిశీలించిన కలెక్టర్**

**ఖమ్మం, సెప్టెంబర్ 8(విజయంన్యూస్):**

డ్రై డేను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం డ్రై డే ను పురస్కరించుకుని రఘునాథపాలెం మండలం పువ్వాడ ఉదయ్ నగర్ లో పర్యటించి ప్రజల్లో డెంగ్యూ దోమల నియంత్రణ, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఇంటింటికి తిరుగుతూ, వృధాగా ఉన్న వస్తువులు, నీరు నిల్వ ఉన్న వస్తువులు ప్రదేశాలు పరిశీలించి, నీటి నిల్వతో డెంగ్యూ దోమలు వృద్ధి చెందుతాయని, నీటి నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వాటర్ బాటిళ్లు, మట్టి కుండలు, మట్టి ఇతర పాత్రలు, వస్తువులను పరిశీలించి, నీరు చేరకుండా జాగ్రత్తలు చేపట్టాలని, కేవలం మన ఇల్లు కాకుండా, పరిసరాలు పరిశుభ్రంగా, నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని ఆయన తెలిపారు. డెంగ్యూ పాజిటివ్ కేసు విషయంలో తీసుకున్న చర్యలు గురించి



వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. పాజిటివ్ వచ్చిన వారికి చికిత్స అందించి, ఆ కేసు ఇంటి లోపల, బయట, పరిసరాల్లో పైరిత్రం పిచికారీ చేయించి, వ్యాధి ప్రబలకుండా అన్ని రకాల చర్యలు చేపట్టాలన్నారు. పాజిటివ్ వచ్చిన వారి చుట్టుప్రక్కల ఇంటింటికి సర్వే చేసి శాంపిల్స్ సేకరించి లక్షణాలను గుర్తించేందుకు పరీక్షలు చేయాలని, తద్వారా డెంగ్యూకి గురైన ఇంటితో పాటు చుట్టూ ప్రక్కల ఇళ్లల్లో కూడా వ్యాధి ప్రబలకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. వైద్య శిబిరాన్ని నిర్వహించాలన్నారు. ఈడీస్ ఈజిప్టే అనే దోమకాటు వల్ల డెంగ్యూ వ్యాధి వస్తుందని, నవజాత శిశువులు, గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లలు, వృద్ధులు, వ్యాధి నిరోధక శక్తి తక్కువ కలిగియున్నవారికి ఈ వ్యాధి సోకే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఆయన అన్నారు. దోమల నియంత్రణతో వ్యాధి రాకుండా జాగ్రత్త పడవచ్చని ఆయన తెలిపారు. ప్రతి మంగళ, శుక్రవారాలు డ్రై డే లుగా పాటించాలని, ఆ రోజుల్లో ఇల్లు, ఇంటి పరిసరాలలో నిల్వ ఉన్న నీటిని తొలగించడం, ఇంటిలో ఉన్న నీటి తొట్టెలు, సిమెంట్ కుండీలు, డ్రమ్ములలో ఉన్న నీటిని మొత్తం పారబోసి, శుభ్రంగా కడిగి, ఆరబెట్టినా తరవాత నీరు నింపుకోవాలన్నారు. దీనివల్ల ఈడిస్ దోమ జీవిత చక్రానికి అంతరాయం ఏర్పడి, లార్వాలు అంతరిస్తాయన్నారు. దోమల నియంత్రణలో ప్రజలు పాలుపంచుకోవాలని కలెక్టర్ తెలిపారు. పనికిరాని గుంతలను, లోతట్టు ప్రదేశాలను, వాడని బావులను పూడ్చి, నీరు నిల్వ కాకుండా చూడాలన్నారు. దోమల నివారణకు యాంటీ లార్వా కార్యాచరణ చేయాలని, నీరు నిల్వ ఉన్నచోట ఆయిల్ బాల్స్ వేయాలని, పాగింగ్ నిర్వహించడం ద్వారా దోమల వృద్దిని కట్టడికి చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వి.వి. అప్పారావు, జిల్లా మలేరియా అధికారి లక్ష్మీనారాయణ, డివిజనల్ పంచాయతీ అధికారి పుల్లారావు, రఘునాథపాలెం ఎంపిడివో రామకృష్ణ, ఎంపీఓ శ్రీనివాస రెడ్డి, మెడికల్ ఆఫీసర్ డా. సంధ్యారాణి, గ్రామ సర్పంచ్ కె. లలిత, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రేగుసమస్యతో.. ప్రాణాపాయ స్థితి

**- 19 ఏండ్లుగా అవస్థ పడుతున్న గోపిరాజ్**

**- కొడుక్కి ప్రాణబిక్ష పెట్టండంటూ తల్లిదండ్రులు వేడ్కోలు**

**ఏన్కూరు, సెప్టెంబర్ 8 (విజయం న్యూస్):**

పుట్టుకతోనే అనారోగ్యంతో అవస్థ. 19 ఏండ్లుగా ప్రేగు సమస్యతో నరకయాతన. అల్లారుముద్దుగా ఆడుకోవలసిన కొడుకు కళ్ళ ముందే అవస్థ పడుతుంటే కొడుకుని బ్రతికించుకొనేందుకు తల్లిదండ్రులు పడుతున్న తపన. రోజువారి కూలికి పోతేనే జీవనాధారం. కొడుకు వైద్యం కోసం లక్షల్లో అప్పులు. ఏమి చేయలేని దీనస్థితి. మండల పరిధిలోని తూతక్క లింగన్నపేట గ్రామపంచాయతీలో అంబేద్కర్ నగర్ కు చెందిన మోదుగు గోపిరాజ్ పరిస్థితి ఇది. మోదుగు నరసింహారావు సుజాత దంపతుల కుమారుడు గోపిరాజ్ పుట్టిన మూడు నెలలు వరకు ఆరోగ్యంగానే ఉన్నాడు. 3 నెలలు ముద్దు మురిపాలు అందించిన కొడుకును చూసి



మురిసిపోయిన దంపతులకు 19 సంవత్సరాలుగా మనోవేదనే మిగిల్చాడు. అకస్మాత్తుగా కొడుకు ఆరోగ్య పరిస్థితి సరిగ్గా లేకపోవడంతో హాస్పటల్ కు తీసుకెళ్లగా ప్రేగు సమస్య ఉందని వైద్యులు తేల్చడంతో ఒక్కసారిగా తల పట్టేసినట్లయ్యింది. అప్పటినుంచి ఇప్పటివరకు కొడుకు కోసం లక్షల రూపాయలు వెచ్చిస్తూనే వైద్యం అందిస్తున్నారు. లోపం ఎక్కడుందో తెలియదు గానీ ఆపరేషన్ చేయించడం, అది వికటించటం జరిగింది. ఆరు నెలల ప్రాయంలోనే ప్రేగు సమస్యను గుర్తించిన వైద్యుడు డాక్టర్ రమేష్ సలహా మేరకు హైదరాబాద్ నిలోఫర్ పిల్లల హాస్పిటల్ కు తీసుకెళ్లడం జరిగింది. అప్పటికే పెద్దప్రేగు కుళ్ళిపోవడంతో మలవిసర్జన ను ఎడమభాగంలో కడుపుకి రంధ్రం ద్వారా బయటికి పంపించే విధంగా ఏర్పాటు చేశారు. మూడు సంవత్సరాల తర్వాత మరల ఆపరేషన్ తో మలద్వారం ద్వారా మలవిసర్జన జరిగే విధంగా చేసినప్పటికీ మరలా ఆపరేషన్ వికటించటంతో చిన్నప్రేగు ప్రత్యమ్నాయం అయ్యింది. విజయవాడలోని మంగళగిరి ఎన్ఆర్ఐ హాస్పిటల్ నందు 12 సంవత్సరాల వయసులో డాక్టర్ సుబ్బారావు సారధ్యంలో మరల ఆపరేషన్ చేయించారు. దురదృష్టం ఏంటంటే మరల ఆపరేషన్ వికటించి గోపిరాజ్ పరిస్థితి యధాస్థితిలోనే ఉంది. 19 సంవత్సరాలు వచ్చిన పరిస్థితి ఏ మాత్రం మారలేదు. తల్లిదండ్రుల ఆశ చావలేదు. ప్రయత్నం ఆగలేదు. కొడుకును బ్రతికించే ప్రయత్నంలో గత ఏడు నెలల క్రితం హైదరాబాద్ గచ్చిబౌలిలోని కాంటినెంటల్ హాస్పిటల్ నందు ఓ స్వచ్ఛంద సేవా సంస్థ సహకారంతో సుమారు ఎనిమిది లక్షలతో ఆపరేషన్ చేయించారు. అయిన పరిస్థితి మారలేదని గ్రహించిన డాక్టర్లు మలవిసర్జన రంధ్రం సన్నగా ఉందని, ఆపరేషన్ చేసి రంధ్రాన్ని పెద్దదిగా చేశారు. అప్పటికే పెద్ద ప్రేగుకు మూడు రంధ్రాలు ఉండటం వల్ల మలం ప్రేగు రంధ్రాల నుండి, మలద్వారం ద్వారా రావడంతో ఆపరేషన్ చేయించిన చోట చీము పట్టడం దుర్వాసన రావడం, అధికంగా మలవిసర్జన చేయడం ద్వారా నీరసించి మంచానికే పరిమితం కావడంతో తల్లిదండ్రులు మనోవేదనతో కన్నీరుమున్నీరవుతున్నారు. ఇన్ని సమస్యలు ఉన్నా, తన ఆరోగ్య పరిస్థితి సరిగ్గా లేకపోయినా అందరితో కలిసిపోయి ఇంటర్మీడియట్ వరకు విద్యను కొనసాగించుకుంటూ వచ్చాడు. అకస్మాత్తుగా కొడుకు ఆరోగ్య పరిస్థితి క్షీణించిపోవడంతో ఇప్పటికే 19 ఏళ్లుగా వైద్యం చేయిస్తూ ఆర్థికంగా దెబ్బతిన్న తల్లిదండ్రులు తన కొడుకును కాపాడండంటూ ఆర్థిక సహాయం కోసం వేడుకుంటున్నారు. తన కొడుకును కాపాడితే జీవితాంతం రుణపడి ఉంటామని ఆర్థిక సాయం చేయమని దాతలను అర్థిస్తున్నారు. ఏది ఏమైనా 19 సంవత్సరాలుగా కొడుకు కోసం పడుతున్న ఆవేదన అర్థం చేసుకొని దాతలు ఆదుకుంటే గోపిరాజ్ అందరిలా ఆరోగ్యవంతంగా జీవించే అవకాశం ఉంటుంది. మానవతా దృక్పథంతో దాతలు ఆర్థిక సహాయం చేయాలని ఆశిద్దాం... దాతలు వివరాల కోసం సంప్రదించవలసిన నెంబర్ 7036263827



## బాణోత్ మదన్ లాల్‌ను కలిసిన వైరా మండల బీఆర్ యస్ ప్రజా ప్రతినిధులు నాయకులు

**(వైరా-విజయం న్యూస్)**

వైరా నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ ను శుక్రవారం ఖమ్మంలో ఆయన నివాసము నందు వైరా మండలానికి చెందిన బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు కలిసినారు. ఈ సందర్భంగా భాణోత్ మదన్ లాల్ వారందరిని ఆప్యాయత మందలిస్తూ పలకరిస్తూ మనందరం బీఆర్ఎస్ కుటుంబం కలిసికట్టుగా ముందుకు పోదాం బిఆర్ఎస్‌ని గెలిపిద్దాం కేసిఆర్ కి కానుక ఇద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా మండల పట్టణ బీఆర్యస్ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, మద్దేల రవి వైరా వర్తక సంఘం అధ్యక్షులు కౌన్సిలర్ వనమా విశ్వేశరావు మాదినేని దుర్గా ప్రసాద్ కోత్తా వెంకటేశ్వరరావు, కౌన్సిలర్లు ధనికుల వేణు దరెల్లి పవిత్ర కుమారి చల్లగుండ్ల నాగేశ్వరావు ఇమ్మడ రామారావు,టి నాగేశ్వరరావు అప్పం సురేష్ మేడురి రామారావు,సూర్యదేవర శ్రీధర్ ఏదునూరు శ్రీనివాసరావు దొంతేబోయనవెంకటేశ్వర్లు పెరుగు ప్రసాదు గుజ్జర్లపూడి దేవరాజ్ నూకల వాసు నాగార్జున్ తడికమల నాగేశ్వరావు దోంతబోయన గోపి నల్లబోలు వెంకటరెడ్డి తదితరులున్నారు.



## మంత్రిగా పువ్వాడ అజయ్ కుమార్ 4 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సంబరాలు

**(వైరా-విజయం న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ రాష్ట్ర మంత్రివర్యులుగా నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం వైరా లో వైరా మాజీ శాసనసభ్యులు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ క్యాంపు కార్యాలయం నందు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్, వనమా చిన్ని రెబ్బవరం సర్పంచ్ సాధాం రామారావు, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్ మాట్లాడుతూ అభివృద్ధి మంత్రి అజయ్ అన్న లక్ష్యం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటు ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదూరి ప్రేమ్ కుమార్ యంద్రతి గోపాలరావు, విలాసాగరం నరేష్ మాచర్ల శంకర్ మెండెం కృష్ణంరాజు శెట్టిపల్లి శ్రీనివాస్ రావు ముదిగొండ పుల్లయ్య ఏలూరు నరసింహారావు నల్లమోతు లక్ష్మీనారాయణ ముల దుర్గాప్రసాద్ వల్లెపు రాము ముఖేష్ వేల్పుల నారాయణ మదర్ బత్తుల వెంకటేష్ నల్గొండ నాని బత్తుల పని బత్తుల లింగారావు, కారుకొండ బోస్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

# వేషగాళ్లు వస్తున్నారు..? జరజాగ్రత్త

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

ఎన్నికలు వస్తున్నాయంటే చాలు కొంత మంది నాయకులు గజకర్ణ, గోకర్ణ వేషాలు వేసుకొని వస్తారని, వారిపట్ల ఖమ్మం నియోజకవర్గ ప్రజలందరు జాగ్రత్తగా ఉండాలని, అలాంటి వారు వస్తే బుద్ధి చెప్పి పంపించాల్సిన అవసరం ఎంతైన ఉందని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కాంగ్రెస్ నేతలపై ధ్వజమెత్తారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్ నందు అర్హులైన వారికి మంజూరు చేసిన లైసెన్స్ ల పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తొలుత మూడు బొమ్మల సెంటర్ నుండి పత్తి మార్కెట్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. రవాణా శాఖ మంత్రి గా పదవి బాధ్యతలు చేపట్టి నేటికీ నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మంత్రి పువ్వాడ కు పలువురు పుష్పగుచ్చాలు ఇచ్చి శాలువాలతో సత్కరించారు. భారీ గజమాలతో మంత్రి పువ్వాడను సత్కరించారు. అనంతరం లైసెన్స్ లు పొందిన 150 మందికి వారికి స్వయంగా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఖమ్మం మార్కెట్ వరంగల్ ఎనిమావిల మార్కెట్ తో పోటీ పడుతుందని అన్నారు. మన మార్కెట్ కు పక్క జిల్లాల నుండి కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా సరుకు వస్తుందని, మంచి గిరాకీ కల్గిన మార్కెట్ ఖమ్మం మార్కెట్ అని అన్నారు. ఖమ్మం మార్కెట్ లో లైసెన్స్ కల్గి ఎవరైతే కుటుంబ సభ్యులు పోయారో వారికి కూడా లైసెన్సులు ఇప్పిచామని తెలిపారు. దొరెపల్లి శ్వేత చైర్మన్ అయిన దగ్గర నుండి



లైసెన్సులు ఇవ్వాలని ప్రతి నిత్యం అడిగేవారని, ఇప్పుడు 150 మందికి లైసెన్స్ లు ఇస్తుంటే సంతోషంగా ఉందన్నారు.

### నేను దేనికి భయపడను.. కానీ అవినీతికి భయపడతా.

నేను దేనికి భయపడనని, ఎవరికి భయపడాల్సిన అవసరం లేదని, ఒక్క అవినీతికి తప్ప ఎవరికి భయపడని, నీతి, నిజాయితీగా పనులు చేసుకుంటూ వెళ్లడమే మా నాన్న నాకు నేర్పిన విద్య అని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. కొంతమంది ఎచ్చిపిచ్చి మాటలు మాట్లాడుతున్నారని, వారి స్థాయి మరిచి అబద్ధాలు ప్రచారం చేస్తారు. కాని ప్రజలకు అన్ని తెలుసని అన్నారు. అర్హులైన వారికి మాత్రమే లైసెన్సులు ఇవ్వండి అని సూచించా. అలనే ఇస్తున్నామని తెలిపారు. అర్హులైన వారి వద్ద నుండి అధికంగా ఒక్క రూపాయి కూడా వసూలు చేయకూడని హెచ్చరించానని తెలిపారు. ఇతర జిల్లాలో లైసెన్స్ మంజూరులో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ముందుగా అర్హులైన 150 మందికి లైసెన్సులు మజూరు చేశాం. మరో 20 మందికి లైసెన్స్ ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తామని తెలిపారు. నా హయాంలో దాదాపు గా 300 మందికి లైసెన్సులు మంజూరు చేశానని తెలిపారు. లైసెన్సులు పొందిన వారు ఇతరులకు భినామీలు కాకూడదని, నేను 150 కి 150 మందికి లైసెన్సులు ఇవ్వాలని వచ్చా కానీ కేవలం 22 మందే రుసుము చెల్లించారంట.. మిగతా వారు కూడా ఆ రుసుము చెల్లించాలని అన్నారు. ఈ సంవత్సరం అకాల వర్షాల కారణంగా మిర్చి పంట ఎక్కువగా పండలేదని అన్నారు. ఒకప్పుడు కొంతమంది దుర్బుద్ధితో ఇక్కడి నుండి మార్కెట్ తరలిపోతుంది అని దుష్ప్రచారం చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు ఎటుబోయింది మార్కెట్ అని దుయ్యబట్టారు. ఆరోపించడానికి కనీసం ముందు వెనక ఆలోచించాలని సూచించారు. ప్రజలు కూడా పనిలేని వారు చెప్పే మాటలను నమ్మొద్దన్నారు.

### 75ఏళ్ల భారతంలో ఖమ్మం మంత్రి వచ్చింది ఇప్పుడే

75 ఏళ్ల భారతంలో ఖమ్మం నియోజకవర్గానికి మంత్రి పదవి ఇప్పుడే వచ్చిందన్నారు. మరొక్కసారి అవకాశం వస్తె హైదరాబాద్ తర్వాత ఖమ్మం నగరం అన్నట్లుగా అభివృద్ధి చేసి చూపానని, మరింతా చూపించాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. ఈ రోజు ఖమ్మం మున్సిపాలిటీకి రూ.100 కోట్లు మంజూరు చేపించుకుని వచ్చానని, ఇప్పటికే మున్నేరుపై తీగల వంతను, మున్నేరుకు ఇరువైపుల ఆర్సీసీ వాల్ నిర్మాణానికి రూ.660 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఎన్నికలు రాగానే కొంత మంది గజకర్ణ గోకర్ణ వేషాలు వేసుకొని వస్తారని, మీరంతా అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఇంత అభివృద్ధి చెందిన ఖమ్మం నియోజకవర్గాన్ని మళ్లీ తిరిగి వెనుకకు నెట్టాలని చూస్తారు. తస్మాత్ జాగ్రత్త అని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా, పార్టీలకు అతీతంగా ఈ భూమి పుత్రుడికి అవకాశం ఇవ్వాలని కోరారు. పక్క ఊరు వాడు వచ్చి ఇక్కడ పోటీ చేస్తే గెలిచాడు అంటే వాడు తిరిగి వాడి ఇంటీకి వెళ్తాడని, నేను కానీ మా నాయన కానీ ఖమ్మం నియోజకవర్గాన్ని పట్టుకుని ఉన్నామి, ఎక్కడికి పోయేది లేదన్నారు. ఈ నియోజకవర్గం మా ఇల్లు.. మీరంతా నా కుటుంబ సభ్యులు ఇక్కడే ఉన్నామని, ఇక్కడే పెరిగాము.. పెరుగుతామని తెలిపారు. సీఎం కెసిఆర్ ని గెలిపించి హ్యాట్రిక్ విజయాన్ని అందించండి.

### ఎవ్వరూ అధైర్య పడొద్దు. అర్హులైన వారికి లైసెన్సులు ఇస్తాం: దోరేపల్లి శ్వేత

ఎవ్వరూ అధైర్య పడొద్దు. అర్హులైన వారికి లైసెన్సులు ఇస్తామని ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ దోరేపల్లి శ్వేత హామినిచ్చారు. మంత్రి పువ్వాడ అజయ్ గురించి కూడా చాలా మందికి తప్పుగా ప్రచారం చేశారని ఆరోపించారు. అభివృద్ధి, సంక్షేమం పట్ల చాలా మందికి ఉన్న ఎన్నో అపోహలను తొలగించామన్నారు. అందుకే అర్హులైన ప్రతి ఒక్కరికీ మొదటి విడత కింద 150 మందికి లైసెన్సుల అందిస్తున్నామని తెలిపారు. ఎన్నికలు ముందున్నప్పటికి పేదలకు న్యాయం జరగాలన్న సంకల్పంతోనే మంత్రి పువ్వాడ గారి సూచనల మేరకు లైసెన్సులు మంజూరు చేస్తున్నామన్నారు. మంత్రి పువ్వాడ 75 ఏళ్ల ఖమ్మం చరిత్రను తిరగరాశారు. కేవలం నాలుగేళ్లలో కనివిని ఎరుగని రీతిలో వేల కోట్లతో అభివృద్ధి చేసి చూపించానని అన్నారు. నిజాయితీతో నిబద్ధతతో ఇంత పారదర్శకంగా లైసెన్సులు ఎవ్వరూ ఇవ్వలేదు. లైసెన్సుల మంజూరులో ఎటువంటి పైరవీలు లేకుండా మంజూరు చేస్తున్నామని స్పష్టం చేశారు. మంత్రి పువ్వాడ అజయ్ మంత్రిగా 4 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనకు పాలకవర్గం, మార్కెట్ ఉద్యోగులు, వ్యాపారులు, రైతుల తరుపున మా శుభాకాంక్షలు తెలిపారు. ఖమ్మం జిల్లాలో గతంలో రూ.100 కోట్లు కేటాయిస్తేనే చాలా గొప్పగా ఫీల్ అయ్యేవాళ్ళం.. కానీ మంత్రి పువ్వాడ అజయ్ రూ.3 వేల కోట్లతో అభివృద్ధి చేశారు. ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత మంత్రి పువ్వాడ అజయ్ కే మన ఓటు. మళ్ళీ వారికి హ్యాట్రిక్ అందించాలని కోరారు.



## ఖమ్మం కార్పొరేషన్ నిధుల వరద

(మొదటిపేజీ తరువాయి..)

ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దున్న సందర్భంగా పలు సమస్యలతో కూడిన వినతులు రావడంతో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఇటీవలే మంత్రి కేటీఆర్ కు చేసిన విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా ఖమ్మం కు రూ.100 కోట్ల నిధులను విడుదల చేశారు. శుక్రవారం హైదరాబాద్ లోని ప్రగతి భవన్ లో ఐటి, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదగా జీవో కాపీ ని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కి అందజేశారు. ఖమ్మం అభివృద్ధికి మరో 100 కోట్ల నిధులు ఇచ్చిన సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కేటీఆర్ కి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రిగా నాలుగేళ్ళ సుపరిపాలన పూర్తి చేసుకున్న అజయ్ కుమార్ కి కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు.

# మంత్రి పువ్వాడకు అభినందనల వెల్లువ..

**మంత్రిగా నాలుగేళ్ళు పూర్తి చేసుకోవడంతో పలువురి అభినందనలు. ఖమ్మం క్యాంపు కార్యాలయంలో సర్వమత ప్రార్థనలు.. కార్యకర్తలు, ప్రజల మధ్య కేక్ కటింగ్..**

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మంత్రిగా బాధ్యతలు స్వీకరించి నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం ఆయనకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన టీఆర్ఎస్ నేతలు, పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పలు పార్టీల నేతలు, ప్రజా సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, న్యాయవాదులు, వైద్యులు, జర్నలిస్టులు ఆయనను కలిసి శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు, జ్ఞాపికలు అందజేసి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వీడీవోస్ క్యాంపు కార్యాలయంలో పార్టీ శ్రేణులు, నాయకులు, పలువురు ప్రజా ప్రతినిధుల నడుమ సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. భద్రాచలం శ్రీ సీతా రామ చంద్ర స్వామీ వారి దేవాలయం నుండి ప్రత్యేకంగా వచ్చిన



అర్చకులు మంత్రి పువ్వాడకు వేదాశీర్వచనాలు ఇచ్చి భద్రాద్రి రామయ్య ప్రసాదాలను అందజేశరు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా మధు, మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం కలెక్టర్ వీపీ గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, ఇల్లందు మున్సిపల్ చైర్మన్ డి.వెంకటేశ్వర్లు, టీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ ఆర్‌జేసీ కృష్ణ, కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, ఖమ్మం, కొత్తగూడెం ఆర్టీఏ మెంబెర్స్ వల్లభనేని రామారావు, గూడపాటి శ్రీనివాస్, కార్పొరేటర్లు, వివిధ శాఖల ప్రభుత్వం అధికారులు, సిబ్బంది, డివిజన్ నాయకులు, తదితరులు మంత్రికి శాలువాలు కప్పి సత్కరించారు. జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు అఫ్జల్‌హసన్, ఆర్‌వీఎస్ సాగర్, నందగిరి శ్రీను, దాసరి రవికుమార్, శాబాసు జ్యోతి, స్వప్న తదితరులు పెద్ద సంఖ్యలో ఉద్యోగులు మంత్రికి శుభాకాంక్షలు చెప్పి కేక్ కట్ చేయించారు.

# మంత్రి పువ్వాడపై ఎమ్మెల్యే రాములు ఫైర్

**(మొదటిపేజీ తరువాయి..)**

ఈ సందర్భంగా ఐదు మండలాలకు సంబంధించిన మండల అధ్యక్షులు ఎంపీపీలు, జడ్పిటిసిలు,సర్పంచులు, కౌన్సిలర్లు, సోసైటీ చైర్మన్లు,రైతు బంధు కన్వీనర్లు, టెంపుల్ చైర్మన్ లు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,దిశ కమిటీ సభ్యులు, జడ్పి కోఆప్షన్ సభ్యులు,పార్టీ సీనియర్ నాయకులు హాజరైయ్యారు. దీంతో వైరాలో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాల పట్ల ప్రజాప్రతినిధులు ఆవేదనను వ్యక్తం చేశారు. కాగా స్పందించిన ఎమ్మెల్యే రాములు నాయక్ మాట్లాడుతూ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. 2018లో స్వతంత్ర అభ్యర్థిగా గెలిచి ఏది ఆశించకుండా టిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకొని, ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలను పాటిస్తూ, పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేశానన్నారు. అయినా తాజాగా ప్రకటించిన జాబితాలో తనను అభ్యర్థిగా ప్రకటించకపోయినప్పటికీ పార్టీ బలోపేతం కోసం కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తున్న తనను ఇలా జిల్లా మంత్రి పువ్వాడ ఇబ్బంది పెట్టడం తగదన్నారు. ఎమ్మెల్యేగా నాకున్న రాజ్యాంగ హక్కులను మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కలగజేసుకొని తన విధులకు ఆటంకం కల్పించడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి పువ్వాడది ఖమ్మం నియోజవర్గమా..? లేకుంటే వైరా నియోజవర్గమా..? అని సూటిగా ప్రశ్నించారు. గిరిజన ఎమ్మెల్యే, గిరిజన అభ్యర్థి మధ్య చిచ్చు పెడుతూ, తన రాజకీయ దురాహంకారాన్ని గిరిజనులపై రుద్దడం సరికాదన్నారు. నాకు తెలియకుండా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మదన్లాల్ పెట్టిన దళిత బంధు లిస్ట్ ను మంత్రి పువ్వాడ ఆమోదించడం పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ మంత్రిగా మీ బాధ్యతలు నిర్వహించడం మర్చిపోయి వైరా నియోజవర్గంలో జోక్యం చేసుకోవడం తగదని హెచ్చరించారు. ఉమ్మడి జిల్లాలో ఇలా పార్టీ నాయకులు, అభ్యర్థుల మధ్య చిచ్చు పెడుతూ అందరినీ ఓడగొట్టి తన ఒక్కడినే గెలిచానని అధిష్టానం దగ్గర చెప్పి మంత్రి పదవి పొందడం కోసం ఇలాంటి చర్యలు చేయడం తగదన్నారు. మంత్రి పువ్వాడ తన విధులకు ఆటంకం కలిగిస్తే తగిన గుణపాఠం చెప్తానని హెచ్చరించారు.

### డౌన్ డౌన్ మినిస్టర్

ఎమ్మెల్యే మాట్లాడుతున్న క్రమంలో కార్యకర్తలు నాయకులు ఒక్కసారిగా సీట్లలో నుంచి లేచి ఎమ్మెల్యే రాములు నాయక్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. అంతే కాకుండా మంత్రి పువ్వాడ ఖబర్ధార్ అంటూ నినాదాలు చేశారు. ఎమ్మెల్యే ని అవిమానిస్తే మమల్ని కూడా అవమానించినట్లేనని, రాష్ట్రంలో సీఎం కేసీఆర్ మాటే శిరోధార్యం అని వైరా నియోజక వర్గంలో లో ఎమ్మెల్యే మాటే వేదం అని వారి అడుగు జాడల్లో ముందుకు వెళ్తామని అన్నారు. గులాబీ జెండా సైనికులుగా పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామని జై కేసీఆర్,జై రాములు నాయక్ అంటూ నినాదాలతో సభా ప్రాంగణం మార్మోగింది. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల పార్టీ అధ్యక్షులు ఎంపీపీలు జడ్పిటిసిలు సర్పంచులు ఎంపిటీసీలు, కౌన్సిలర్లు, వివిధ హోదాలో ఉన్న నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

### సంచలనంగా మారిన వైరా ఎమ్మెల్యే ఆగ్రహం

వైరా ఎమ్మెల్యే రాములు నాయక్ ఉన్నఫలంగా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పై ఆగ్రహం వ్యక్తం చేయడం, ఒక రేంజ్ లో ప్రశ్నల వర్షం కురిపించడం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. ఒక వైపు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మంత్రి గా బాధ్యతలు చేపట్టి నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఖమ్మం నగరంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సంబరాలు చేసుకుంటుంటే, మరో వైపు ఈ రోజున ఎమ్మెల్యే రాములు నాయక్ మంత్రిపై తీవ్రస్థాయిలో ద్వజమెత్తడం పట్ల సంచలనంగా మారింది. అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉన్న రాములు నాయక్, అధికార పార్టీ మంత్రిపై దుషణలు చేయడం పట్ల రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.



## శ్రీనివాస్ భూ పోరాటాల సేవలను గుర్తించిన జిల్లా రెవిన్యూ అధికారి

**తల్లాడ సెప్టెంబర్ 08 (విజయం న్యూస్)**

తల్లాడ మండలం శుక్రవారం అన్నారుగూడెం గ్రామ నివాసి ఇస్నపల్లి శ్రీనివాస్ పలు పేదల భూ సమస్యలపై స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకువెలుతూ ,కోయ గిరిజన ప్రాంతాల్లో సేవలు అందిస్తూ, మతిస్థిమితం కోల్పోయిన యాచకులకూ ,బాటాచారులకు, చేస్తున్న సేవకు గుర్తించి ప్రశంచించీ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జ్ఞాపికను, ధృవీకరణ పత్రాలను, అందించింది శాలువ సత్కారాలతో అభినందించి కొనియాడిన జిల్లా అధికారి. ఈ కార్యక్రమం హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జిల్లా బాధ్యులు శ్రీమతి గోవాడ ప్రశాంతి ఆధ్వర్యంలో ఘనంగ నిర్వంహించరు. ఇందుకు ముక్య అతిథులుగా సంస్థ చైర్మన్ డాక్టర్ బొడ్డపాటి దాసు. ఆర్డిఓయమ్, వెంకటేశ్వర్లు. హై కోర్టు లాయర్ అరుణా చలం. అయ్యప్పా. న్యాయ వాది, అజ్మీత్, ఉన్నిషా. పీ, రత్నం. ఏ పీ యమ్, శు భాకర్. కే, సాయి కుమారి. కోటి. సునీత. సుజాత. మచిలీపట్నం మండల సమాఖ్య సభ్యులు, వెలుగు సిబ్బంది అధికారులు తదితరులు పాల్గొని యన్జీ ఓ శ్రీనివాస్ సేవలు కొనియాడారు.

## శోబాయాత్రను ప్రారంభించిన మంత్రి పువ్వాడ

**(ఖమ్మంప్రతినిధి-విజయం న్యూస్)**

శ్రీ కృష్ణ జన్మాష్టమి పురస్కరించుకుని ఖమ్మం త్రీ టౌన్లోని శ్రీ మురళీ కృష్ణ మందిరంలో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భద్రాద్రి బ్యాంక్ చైర్మన్ చేరుకూరి కృష్ణమూర్తి గారు మంత్రి పువ్వాడను జ్ఞాపిక, శాలువాతో సత్కరించారు. అనంతరం శోబాయాత్రను కొబ్బరి కాయ కొట్టిన లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో సుడా చైర్మన్ విజయ్ కుమార్, ఆర్జేసీ కృష్ణ, కార్పొరేటర్ పసుమర్తి రాంమోహన్, పసుమర్తి సాంబశివ రావు, మెళ్ళచెరువు వెంకటేశ్వర్లు, కురువెళ్ళ లక్ష్మీనారాయణ, గోళ్ళ రాధాకృష్ణ, గుమ్మడివెల్లి శ్రీను, కన్నం ప్రసన్న కృష్ణ తదితరులు ఉన్నారు.



## మంత్రి పువ్వాడకు శుభాకాంక్షలు తెలిపిన చింతనిప్పు కృష్ణచైతన్య

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

రాష్ట్ర రవాణాశాఖ మంత్రిగా ప్రమాణస్వీకారం చేసి నాలుగేళ్ళ సుపరిపాలన పూర్తిచేసుకున్న శుభ సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కి బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు చింతనిప్పు కృష్ణచైతన్య శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారిని వీడీఎస్ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి గా పువ్వాడ అజయ్ కుమార్ జిల్లా అభివృద్ధిపై చెరిగిపోని ముద్ర వేసుకున్నారు అని,ఖమ్మం కు నిధుల వరద పారిస్తున్నారు అని అన్నారు. రానున్న రోజుల్లో మంత్రి అజయ్ నాయకత్వం లో బీఆర్ఎస్ పార్టీ జైత్రయాత్ర కొనసాగుతోంది



అని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ యువజన విభాగం నగర ప్రధాన కార్యదర్శి మాటేటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా "కోరం" జన్మదిన వేడుకలు

**(ఇల్లందు-విజయంన్యూస్)**

ఇల్లందు పట్టణంలో గల జెడ్పీ చైర్మన్ క్యాంపు కార్యాలయం,విజయ లక్ష్మీ నగర్ గ్రామ పంచాయతీ నందు మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు .,పూల వర్షంతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వారివెంట పట్టణ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, జిల్లా, నియోజకవర్గ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

